
ఆసిఫాబాద్ టౌన్ : మండలంలోని బెల్గాంకు చెందిన 40 మంది బీఆర్ఎస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేశ్వర్‌రావు


వాంకిడి: ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ అజయ్‌కుమార్, సర్పంచ్ తుకారాం


కెరమెరి: ఝరి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న కేటీఆర్ సేవా రాష్ట్ర నాయకుడు అజ్జు

# మరోసారి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి
- తిర్యాణి మండలంలో విస్తృత ప్రచారం
- బీఆర్ఎస్‌లో భారీ చేరికలు


తిర్యాణి: సమావేశంలో మాట్లాడుతున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి

తిర్యాణి, నవంబర్ 21: మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తనను ఆశీర్వదిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి అన్నారు.మంగళవారం మండలంలోని చెలిమెల, కొద్దుగూడ, మాణిక్యాపూర్,హాస్నూర్,భీంపూర్,బాందర్‌గూడ, తోయరేటి,ముల్కలమంద,మంగీ, రాళ్లకన్నేపల్లి, గడల పల్లి గ్రామాలతో పాటు ఉమ్మడి రోంపల్లి గ్రామాల్లో అభ్యర్థి కోవ లక్ష్మి ,ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్, ఆత్రం యూత్‌ఫోర్స్ జిల్లా అధ్యక్షుడు ఆత్రం వినోద్‌తో కలిసి ఇంటింటా ముమ్మర ప్రచారం చేశారు. ముందుగా కోవలక్ష్మికి గ్రామాల్లోని గిరిజనులు తమ సంస్కృతి సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంగీలో కుమ్రంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సమ యంలో ఎంతో మంది అపరిచితులు వస్తుంటారని వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. పని చేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. సీఎం ఆశీర్వా దంతో వచ్చిన తనను ఆశీర్వదీస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి రూ.150 కోట్ల నిధులు రోడ్ల నిర్మాణాలకు మంజూరయ్యా యని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం కావాలనే మారుమూల గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలు నిలచిపోయేలా ఫారెస్టు క్లియరెన్స్ నేపంతో అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందని ఆరోపించారు. ముఖ్యంగా మండలంలోని గోపెర,మంగీ, గుండాల ప్రధాన రోడ్ల నిర్మాణాలు జనవరిలో పూర్తయ్యేలా చర్యలు చేపడుతామన్నారు.నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను చూసి మరోసారి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. అనంతరం ఆయా గ్రామాల్లోని 350 మందికి పైగా ఆయా పార్టీలకు చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరగా కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు మర్సుకోల సరస్వతి, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు, బీఆఆర్ఎస్ నాయకులు బుర్స పోచయ్యా, ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్,పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, రైతుబంధు మండలాధ్యక్షుడు శంకర్ గౌడ్, సర్పంచ్‌ల సం ఘం జిల్లా, మండలాధ్యక్షుడు మడావి గుణవంతరావు, కుర్సెంగ బాదిరావు, నాయకులు ముత్యం రాజయ్యా, హన్మండ్ల శంకరయ్యా, కిలిశెట్టి శంకరయ్యా, బ్రహ్మం, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

**• కోవలక్ష్మిని గెలిపించాలని విస్తృత ప్రచారం**

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్21: అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని కోవ లక్ష్మి నివాసంలో రెబ్బెన ఎంపీపీ సౌందర్య అధ్వర్యంలో మండలంలోని పోతెపల్లి, మాదవాయిగుడ గ్రామాలకు చెందిన 100 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి కోవలక్ష్మి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పలు గ్రామాల ప్రజలు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పేదల ఆకలి తీర్చే విధంగా ఉందన్నారు. ఆసిఫాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు పేర్కొన్నారు.

**• బీఆర్ఎస్ విస్తృత ప్రచారం..**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్,సందీప్‌నగర్, బాపునగర్ తదితర కాలనీల్లో బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు తన అనుచరులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వ హిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం మండలంలోని బెల్గాం గ్రామానికి చెందిన 40 మంది వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, సర్పంచ్‌లు పున్నందాస్, ఉపసర్పంచ్ విజ్జు, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, నిజాం వందన, ప్రసాద్‌గౌడ్, రాముగౌడ్, ఆచ్యుత్‌రావు, జమీల్, స్మాయిల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంధం శ్రీనివాస్, గోపాల్‌నాయక్, సయ్యద్ నీసర్ ఉన్నారు.

**• కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అత్రం సక్కు బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రెబ్బెన మండలంలోని పొతపల్లి, మదావాయిగూడ, వరదలగూడ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు రెబ్బెన ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

**• వాంకిడి మండలంలో..**

వాంకిడి, నవంబర్ 21 : మండల కేంద్రంలోని కేబీనగర్,లక్ష్మినగర్, బస్టాండ్ ఏరియాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మికి మద్దతుగా జడ్పీటీసీ అజయ్‌కుమార్, స్థానిక సర్పంచ్ తుకారాం,బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కోవలక్ష్మిను భారీ మోజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జబోరే పెంటయ్యా, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అశోక్, షఫిక్, అషూతోష్, ఆషమ్,రఘు,అయ్యూబ్, అనిల్ ఉన్నారు.

**• బీఆర్ఎస్‌తోనే మైనార్టీల అభివృద్ధి**

కెరమెరి, నవంబర్ 21: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యమని అందరూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మిని గెలిపించాలని కేటీఆర్ సేవా సమితి రాష్ట్ర నాయకుడు అజ్జు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కెరమెరి, సుర్దాపూర్, ధనోర, ఝరి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. షాదీ ముబారక్, ఇమామ్‌లకు గౌరవవేతనాలు, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలు, కళాశాలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. ఇతర పార్టీలు చెప్పే మాయ మాటలు నమ్మవద్దని, కారు గుర్తుకు ఓటు వేసి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో ధనోర ఉపసర్పంచ్ రిజ్వాన్, తెలంగాణ ఉద్యమ గాయకుడు ఇర్ఫాన్, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఇస్లామ్, అహ్మద్, వసీం, తాజ్, జావీద్, స్థానిక మైనార్టీ నాయకులు ఇసాక్, రఫీక్, మహ్మద్ పాల్గొన్నారు.

**• రెబ్బెన మండలంలో కారు జోరు..**

రెబ్బెన మండలంలోని అన్ని గ్రామాల్లో కారు జోరు కొనసాగుతున్నది. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ వెళ్తూ తెలంగాణ సర్కారు అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రజల నుంచి కూడా సానుకులంగా మద్దతు వస్తుండడంతో బీఆర్ఎస్ నాయకులు ప్రచారంలో స్పీడు పెంచారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని పథకాల గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ కోవ లక్ష్మిని గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**• బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలి**

రెబ్బెన, నవంబర్ 21: బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. రెబ్బెన ఎంపీటీసీ పెసరి మధునయ్యా ఆధ్వర్యంలో సుమారు 150 మంది ముదిరాజ్‌లు మంగళవారం ఆసిఫాబాద్‌లో స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరగా వారికి కోవ లక్ష్మి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

**• కారు గుర్తుకే ఓటెయ్యాలి**


సిర్పూర్(యు) నవంబరు 21 : ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో ని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలో మంగళవారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగ్వంత్‌రావ్‌తో కలిసి బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకే ఓటు వేయాలని ఇంటింటా తిరుగుతూప్రభుత్వం అమలు చేసే మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించి కారు గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిను గెలిపించాలని ఓటు అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెందోర్ నాగోరావ్, మాజీ సర్పంచ్ ఆత్రం ప్రకాశ్, బీఆర్ఎస్ నాయకులు అర్క నాగోరావ్, ఆత్రం రాజేశ్వర్, తొడసం తిర్మన్‌రావ్, ఉయిక రాము, కరిమ్ తదితరులు ఉన్నారు.

**• బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి**

జైనూర్, నవంబర్ 21: బీఆర్ఎస్ హయాంలోనే దళితుల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నా బాహు సాటే మనుమడు సచిన్ భావు సాటే అన్నారు. మండల కేంద్రంలో వంజరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ ముండే ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పేదింటి ఆడబిడ్డల వివాహానికి కల్యాణ లక్ష్మి పథకం కింద రూపాయలు లక్ష అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని చెప్పారు. కార్యక్రమంలో దివంగత డీసీసీబీ చైర్మన్ తనయుడు ఉద్ధవ్ కాంబ్లే, సీనియర్ నాయకులు ముండే సతీశ్, డోంగ్రే సమాధాన్, చాహక్కటి గణేశ్, షాదుల్ ఉన్నారు.

**• వారసంతలో బీఆర్ఎస్ ప్రచారం.**

లింగాపూర్,నవంబర్ 21: మండలకేంద్రంలోని వారసంతలో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాని నినాదాలతో అంబేద్కర్ చౌక్ నుంచి పోలీసు ష్టేషన్ మీదుగా ఆయా కూడళ్ల గుండా వార సంత వరకు ప్రజాప్రతినిధు లు,నాయకులు,కార్యకర్తలు భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆడ సవిత,బీఆర్ఎస్ మండలాధ్యాక్షుడు ఆత్రం అనీల్ కుమార్ మాట్లాడారు.రానున్న ఎన్నికల్లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అడె ఆత్మరాం,మాజీ ఎంపీటీసీ గౌరీబాయి,ఆయా గ్రామాల్లోని సర్పం చ్‌లు,ఎంపీటీసీలు,నాయకులు,ఆయా గ్రామాల్లోని ప్రజలు పాల్గొన్నారు.


సిర్పూర్(యు): ఓటర్లకు మ్యానిఫెస్టోను వివరిస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగ్వంత్‌రావ్, బీఆర్ఎస్ నాయకులు


లింగాపూర్: మండలకేంద్రంలో ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు


జైనూర్: మాట్లాడుతున్న అన్నా భావు సాటే మనువుడు సచిన్ భావు సాటే